# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 106 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 14 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## బైకును ఢీకొన్న వాహనం

### ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

మెదక్, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం) జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళ్తున్న బైక్ ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. రేపు (ఆదివారం) జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

# మెస్సీతో మ్యాచ్.. గోల్ కొట్టిన రేవంత్‌రెడ్డి

### స్టేడియంలో రాహుల్, ప్రియాంక కూతురు, కొడుకు



**హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం)**

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

**కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.



# నేడు రెండో విడత పంచాయతీ ఎన్నికలు

### సర్వం సిద్ధం చేసిన అధికారులు

### 4,331 పంచాయతీలు, 38,337 వార్డు సభ్యులకు ఎన్నిక

### ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్



**హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం)**

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. 4,333 పంచాయతీలు, 38,350 వార్డు సభ్యలకు ఎన్నిక నిర్వహించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుండగా మధ్యాహ్నం 2 నుంచి లెక్కింపు నిర్వహించేలా ఈసీ ఏర్పాట్లు చేసింది.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు : ఆదివారం జరగనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికలకు ఈసీ విస్తృత ఏర్పాట్లు చేసింది. రెండో విడతలో 193 మండలాల్లోని 4,333 సర్పంచి పదవులు 38,350 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించనుండగా మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోసం 38,337 పోలింగ్ కేంద్రాలను వినియోగిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ..మిగతా 2లో



# శాంతితోనే దేశాభివృద్ధికి బాటలు: అమిత్‌షా

### 2026 బస్తర్ ఒలింపిక్స్ వేడుకలకూ వచ్చి తీరుతా

### అప్పటికల్లా దేశంలో మావోయిజాన్ని తుదముట్టిస్తాం

### మిగతా మావోయిస్టులూ లొంగిపోవాలి

### 'బస్తర్ ఒలింపిక్స్ 2025' ముగింపు వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం)**

నక్సలిజం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. మావోయిస్టులుగా మారి ఆయుధాలను చేతపట్టిన వారికి కానీ, మావోయిస్టులను ఎదుర్కొనే భద్రతా బలగాలకు కానీ నక్సలిజం వల్ల ప్రయోజనం లభించదని ఆయన స్పష్టం చేశారు. శాంతి మార్గం మాత్రమే దేశ అభివృద్ధికి బాటలు వేయగలదన్నారు. శనివారం ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో ఉన్న ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన ..మిగతా 2లో

# కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం

### తిరువనంతపురంలో కాషాయ జెండా

### 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ

### కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని

### పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ

2



# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

### వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం)**

సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లో అనకాపల్లె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076)



# శాంతితోనే దేశాభివృద్ధికి బాటలు: అమిత్‌షా

మొదటి పేజీ తరువాయి...

'బస్తర్ ఒలింపిక్స్ 2025' ముగింపు వేడుకల్లో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించారు. నక్సలిజం అనే విష సర్పమే బస్తర్ ప్రాంతంలో అభివృద్ధిని ఇన్నేళ్లుగా అడ్డుకుందని ఆయన పేర్కొన్నారు. నక్సలిజం అంతం కాగానే ఈ ప్రాంతంలో అభివృద్ధికి సంబంధించిన నూతన అధ్యాయం మొదలవుతుందన్నారు.

**బస్తర్‌ను అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా మారుస్తాం**

2026 మార్చి 31కల్లా నక్సలిజాన్ని అంతం చేయాలనే లక్ష్యాన్ని మోదీ సర్కారు నిర్దేశించుకుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌ను రాబోయే ఐదేళ్లలో దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా మార్చాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉందని వెల్లడించారు. ఇప్పటికీ మావోయిస్టుల్లోనే ఉన్నవారు ఇకనైనా జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని వదిలేసే వారికి మెరుగైన పునరావాస ప్యాకేజీలను అందిస్తున్నామన్నారు. మావోయిస్టుల రెడ్ టెర్రర్‌ను పూర్తిగా అంతం చేసేందుకు మోదీ సర్కారు నిర్దేశించుకున్న గడువు సమీపిస్తోందని అమిత్‌షా గుర్తుచేశారు.

**2026లోనూ జగదల్‌పూర్‌కు వచ్చి తీరుతా**

"నేను 2024 సంవత్సరంలో జరిగిన బస్తర్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లోనూ పాల్గొన్నాను. ఈసారి కూడా జగదల్‌పూర్‌కు వచ్చాను. 2026లో జరిగ్గే వేడుకలకు కూడా తప్పకుండా హాజరవుతానని నేను వాగ్దానం చేస్తున్నాను. 2026 – బస్తర్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల సమయానికి ఛత్తీస్‌గఢ్‌తో పాటు యావత్ భారతదేశంలో నక్సలిజాన్ని తుద ముట్టించి తీరుతాం. బస్తర్ డివిజన్‌లోని గిరిజన




జిల్లాలు కాంకేర్, కొండగావ్, బస్తర్, సుక్మా, బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతెవాడలను అభివృద్ధి చేస్తాం. 2030 డిసెంబరుకల్లా ఈ జిల్లాలను దేశంలోనే అత్యంత వికసిత గిరిజన జిల్లాలుగా తీర్చిదిద్దుతాం. ఈ జిల్లాల్లోని ప్రజలకు ఇళ్లు, విద్యుత్, మరుగుదొడ్లు, నల్లా నీరు, ఎల్‌పీజీ కనెక్షన్, రోడ్లు, ప్రతి 5 కి.మీకు ఒక బ్యాంకు, ప్రాథమిక ఆస్పత్రులు, కమ్యూనిటీ ఆస్పత్రులు, ప్రతినెలా ఉచిత ఆహార ధాన్యాలు, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తాం" అని అమిత్‌షా వెల్లడించారు.

**నాడు తుపాకీ చప్పుళ్లు- నేడు స్కూలు బెల్స్**

"బస్తర్ స్వరూపం మారుతోంది. ఇప్పుడు భయం స్థానంలో ఆశలు చిగురిస్తున్నాయి. ఒకప్పుడు తుపాకీ చప్పుళ్లు ప్రతిధ్వనించిన పల్లెల్లో నేడు స్కూలు బెల్స్ మోగుతున్నాయి. అభివృద్ధి అనేది కలగా మిగిలిన బస్తర్ ప్రాంతంలో, ప్రస్తుతం రోడ్డు ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, హైవేల నిర్మాణాలు జరుగుతున్నాయి. లాల్ సలామ్ నినాదం స్థానంలో భారత్ మాతా కీ జై నినాదాలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ గొప్ప మార్పులు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆపరేషన్లు మంచి ఫలితాలను ఇచ్చాయి. కేవలం మావోయిస్టులను అంతం చేయాలనే లక్ష్యంతో మేం పనిచేయలేదు. వారిని జనజీవన స్రవంతిలోకి సాదరంగా ఆహ్వానించాం. మా ప్రయత్నం ఫలించి గత రెండేళ్లలో 2వేల మందికిపైగా మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో గిరిజన తెగల నేతలు కూడా కీలక పాత్ర పోషించారు. ఆ నేతల పిలుపు మేరకు మావోయిస్టులలో ఉన్న ఎంతోమంది యువత ఆయుధాలను వదిలేసి, జనజీవన స్రవంతిలోకి అడుగుపెట్టారు. మావోయిస్టుల్లో మిగిలి ఉన్నవారినీ జనం మధ్యకు తీసుకొచ్చేందుకు ఇకపైనా కృషిని కొనసాగించాలని గిరిజన తెగల నేతలను నేను ఈసందర్భంగా కోరుతున్నాను. సభ్య సమాజంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను మావోయిస్టులకు వివరించాల్సిన అవసరం ఉంది" అని అమిత్‌షా చెప్పారు.

**ప్రతిభావంతులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం**

"ఈసారి బస్తర్ ఒలింపిక్స్‌లో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో 700 మందికిపైగా మాజీ మావోయిస్టులు పాల్గొన్నారు. వారంతా విభజనకు బదులు ఐక్యతను, వినాశనానికి బదులు వికాసాన్ని ఎంచుకున్నారు. ఈ పోటీలను స్వయంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన మాజీ మావోయిస్టులను వారు ఎంపిక చేసి అత్యుత్తమ శిక్షణను అందిస్తారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు వారిని పంపుతారు. 2036లో జరిగే కామన్వెల్త్ క్రీడల కోసం కూడా వారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తారు. 2026 బస్తర్ ఒలింపిక్స్ కల్లా బస్తర్ ప్రాంతానికి మావోయిజం నుంచి పూర్తి విముక్తి లభిస్తుంది" అని అమిత్‌షా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రమణ్ సింగ్, డిప్యూటీ సీఎంలు అరుణ్ సావ్, విజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమావతి పేట ప్రవీణ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ

అయ్యప్ప స్వామి పడి పూజ లో పాల్గొన్న బీజేపీ నాయకులు

బుద్వేల్, డిసెంబరు 13 (నమస్తే ఉదయం) : ప్రేమావతిపేట్ కు చెందిన ఎ ప్రవీణ్ గురు స్వామి ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో 18వ పడి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి పాటలు, భజనలతో ప్రేమావతిపేట్ పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, వై.శ్రీధర్, పి.మల్లేశ్ యాదవ్, బండి నరోత్తమరెడ్డి, జర్నలిస్టు సంఘం నాయకులు ఎ పి చారి, ఎం. రాంబాబు యాదవ్ గురు స్వామి లు పూజలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



ఆక్స్ఫర్డ్ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ స్కూల్స్ లో జరిగిన స్పోర్ట్స్ డే లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ..

# క్రీడలతో మానసిక ఉల్లాసం

కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్13 (నమస్తే ఉదయం):- క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మంగాపురం కాలనీలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆక్స్ఫర్డ్ ఐఐటి అండ్ మెడికల్ ఫౌండేషన్ స్కూల్స్ తో పాటు అల్వాల్ సైనిక్ పూరి స్కూల్స్ స్పోర్ట్స్ డే సందర్భంగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక ఆరోగ్యం లభిస్తుందన్నారు. క్రీడల్లో రాణించడం వలన చదువులో చురుకుదనం క్రమశిక్షణ ఏకాగ్రత కలుగుతాయని చెప్పారు. రన్నింగ్ పోటీలో పాల్గొన్న వారికి మెడల్స్ ను ఆమె ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జోసెఫ్ రెడ్డి ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, రెడ్డి ఆరోగ్య రెడ్డి, స్వాతి, మాధవి, ముంతాజ్, ఇక్బాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

మొదటి పేజీ తరువాయి...

మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.



# నేడు రెండో విడత పంచాయతీ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

పోలీసులు బందోబస్తు కల్పిస్తున్నారు.415 గ్రామాల్లోని సర్పంచి పదవులు ఏకగ్రీవం : 4,333 పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా అందులో 415 గ్రామాల్లోని సర్పంచి పదవులు ఏకగ్రీవమయ్యాయి. 5 పంచాయతీల్లో సర్పంచి పదవికి నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల సంఘం వెల్లడించింది. మిగతా 3,911 గ్రామాల్లోని సర్పంచి పదవుల కోసం 12,782 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. మొత్తం 38,350 వార్డులు నోటిఫై కాగా అందులో 108 వార్డులకి నామినేషన్లు దాఖలుకాలేదు. 8,307 వార్డులు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. మిగిలిన 29,917 వార్డులకు పోలింగ్ నిర్వహిస్తుండగా 71,071 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.రెండు సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరపడం లేదు : గ్రామ పంచాయతీల్లో సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాని 5 గ్రామాల్లో రెండు నల్గొండ జిల్లాలో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా, మంచిర్యాల జిల్లా, వరంగల్ జిల్లాలో ఒకటి చొప్పున ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండు సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరపడం లేదని ఈసీ వివరించింది.లెక్కింపు పూర్తై ఉన్నతాధికారులకు సమాచారం : ఆదివారం జరిగే పోలింగ్ కోసం ఆయా కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి అధికారులు సామాగ్రి పంపిణి చేశారు. పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేసిన ఉన్నతాధికారులు తొలి విడత మాదిరిగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలని కోరారు. లెక్కింపు పూర్తై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన తర్వాతనే అధికారికంగా ప్రకటించాలని పేర్కొన్నారు.

# కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం

**తిరువనంతపురం, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం)**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వం లోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# పంచాయతీ ఎన్నికల ఫలితాల తర్వాత మొదలైన పరామర్శల పర్వం

పటాన్ చెరు, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం): పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో పంచాయితీ ఎన్నికల ఫలితాల అనంతరం నాయకులు పరామర్శ యాత్రలు మొదలు పెట్టారు. తాము మద్దతు పలికిన అభ్యర్థులు ఓటమి పాలైన నేపథ్యంలో ఈ పరామర్శల యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ముగిసిన పంచాయితీ ఎన్నికల ఫలితాల్లో పలువురు వివిధ పార్టీల తరపునుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయిన వారిని నియోజకవర్గ స్థాయి నేతలు ఇంటికి వెళ్ళి మరీ పరామర్శలు చేసి, తాము అండగా నిలబడతామని భరోసా ఇస్తున్నారు. ఎలాంటి ఇబ్బందీ పడవద్దని, ఆపద సమయంలో తాము మద్దతు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కొందరు నేతలు సర్పంచ్ అభ్యర్థులుగా, మరికొందరు



వార్డు సభ్యులుగా ఆయా స్థానాలకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో నేతలు తాము మద్దతు పలికిన అభ్యర్థులు ఓటమితో కుంగిపోకుండా ఉండేందుకు స్వయంగా ఓటమి పాలైన వారిని కలిసి తమ తరపున భరోసా ఇస్తున్నారు. అంతేకాకుండా రానున్న మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇస్తున్నారు. భవిష్యత్తులో ఎలాగోలా రాజకీయ ప్రయోజనాలు దక్కుతాయని హితబోధ చేస్తున్నారు. దీంతో ఓటమి పాలైన నాయకులు కొంత మేరకు ఉపసమనం పొందుతున్నారు.

# ఏసుక్రీస్తు బోధనలను స్మరించుకోవటం ప్రేమ శాంతికి చిహ్నాం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 13 ( నమస్తే ఉదయం): అల్వాల్ సర్కిల్లో అల్వాల్ పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కార్నివాల్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ప్రేమ్ కుమార్, శోభన్ బాబు రాజేందర్ పెద్ద ఎత్తున క్రిస్టమస్ కార్ని వాళ్ళు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలను స్మరించుకోవటం, ప్రేమ, శాంతికి నిదర్శనం అని అన్నారు. సేవా స్ఫూర్తిని పంచుకోవడం, కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని చెప్పారు. క్రీస్తు ఆశీస్సులు అందరికీ లభించాలని ఆయన కోరారు. ఈ ర్యాలీ బతుకమ్మ పార్కు నుండి . మంజీరా కాలనీ ఓల్డ్ అల్వాల్ మెయిన్ రోడ్డు విబిఆర్ గార్డెన్ మీదుగా తిరిగి బతుకమ్మ పార్కు చేరుకుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్ చిత్తాయి, పాస్టర్ సోమశేఖర్, పాస్టర్




అల్వాల్‌లో చేపట్టిన క్రిస్మస్ కార్నివాల్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

మృత్యుంజయ, పాస్టర్ సాల్మన్, పాస్టర్ మోజెస్, పాస్టర్ మైకేల్, పాస్టర్ డేవిడ్, ఫ్రాంక్లిన్, పాస్టర్ విన్సెంట్, పాస్టర్ ఆనంద్, పాస్టర్ విజయ్ భూషణ్, పాస్టర్ వేణు నాదం, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, పవన్ ,శోభన్ బాబు,ప్రేమ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కళ్యాణానికి మంత్రులకు

# ఆహ్వానం పలికిన ఉత్సవ కమిటీ







కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఆహ్వానం

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(నమస్తే ఉదయం): కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానానికి నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీ శనివారం హైదరాబాదులో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖని, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ ని, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డిని కలిసి నేడు ఆదివారం రోజున ఉదయం అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి స్వామివారి ప్రసాదాలు, కండువాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, సభ్యులు చిగిరి కొమురయ్య, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, వెలుగుల మల్లేశం, గొరిగె రవి, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, మెరుగు నరేష్ గౌడ్, పల్లె మహేష్ యాదవ్, నంగునూరు సత్యనారాయణ లు పాల్గొన్నారు.



## శాంతియుత, న్యాయమైన సురక్షిత వాతావరణం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్

### వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(నమస్తే ఉదయం): వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ కుమార్ లతో పాటు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జనగామ మండలం లోని పెంబర్తి, సిద్దెంకి, ఒబుల్కేశవాపూర్, ఎర్రగొల్లపహాడ్ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో శాంతియుత, న్యాయమైన సురక్షిత వాతావరణం కల్పించడమే ఈ ఫ్లాగ్ మార్చ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ లు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి అవగాహన కల్పించి, ఎన్నికల కాలంలో శాంతి సామరస్యాలు కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించాము. అలాగే ఎంసీసీ ఉల్లంఘనలు, అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనడం, ఎలాంటి అల్లర్లు సృష్టించినా చట్టపరంగా ఎదురయ్యే పరిణామాలపై కూడా అవగాహన కల్పించారు. అధికారులు గ్రామాల్లోని సున్నిత ప్రాంతాలను పరిశీలించి, స్థానికులతో మాట్లాడి, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో విశ్వాసం పెరిగి, రానున్న ఎన్నికల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయనే నమ్మకం కలిగింది.

## ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(నమస్తే ఉదయం): ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పకుండా వినియోగించుకోవాలని. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. నేడు జరగనున్న రెండవ విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



## సజావుగా రెండవ విడత ఎన్నిక

### బాధ్యత యుతం గా ఎన్నికల విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(నమస్తే ఉదయం): నేడు రెండవ విడత ఎన్నికల సందర్భంగా జనగాం, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో జరుగుతున్న మెటీరియల్ పంపిణి ని సరిగ్గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగాం, బచ్చన్నపేట, మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించి, మెటీరియల్ పంపిణి ప్రక్రియ ను పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులను పరిశీలించారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు, మైక్రో అబ్జర్వర్ లకి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ సామాగ్రితో అధికారులు



ప్రమాదానికి కారణమైన లారీ



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కృష్ణ

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

బుద్వేల్, డిసెంబరు 13 (నమస్తే ఉదయం): రోడ్డు ప్రమాదంలో ఓ సెక్యూరిటీ గార్డు శనివారం ఉదయం దుర్మరణం చెందాడు. ఈ సంఘటన పీడీపీ నుంచి బహదూర్ పురా వెళ్లే దారిలో ఆరాంఘర్ చౌరస్తా వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి....ఉప్పుగూడ కు చెం దిన క్రిష్ణ (60) సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం 7.20 ప్రాం తంలో డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళుతున్నాడు. అతను అరాంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన టీజీ05 టీ 5229 నెంబర్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో క్రిష్ణ అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్ధం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీ కి తరలించారు. కేసు దర్యాప్తు లో ఉంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

### సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారం

### దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(నమస్తే ఉదయం): జిల్లా లోని పాలకుర్తి నియోజకవర్గం, దేవరుప్పుల మండలంలో కోలుకొండ, రామచంద్రపురం, అప్పిరెడ్డి పల్లి, చౌడూర్, రాంబోజీ గూడెం, చిన్నమడూర్, పెద్దతండా, చిప్పరాలతండా, లకావత్ తండా, మాధపురం, దుబ్బాతండా, దేవునిగుట్టతండా, పొట్టిగుట్టతండా, గ్రామాల్లో సర్పంచ్ ల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లను వార్డు మెంబర్లను అధిక మెజార్టీతో గెలిపించి, తమ గ్రామాల అభివృద్ధికి భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,సర్పంచ్, వార్డ్ మెంబర్స్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓట్ల సంఖ్యా ప్రకారం నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### పటాన్ చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే వినతి



గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం):**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన జనాభా, ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని,పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్ ని కలిసి నూతన డివిజన్ల ఏర్పాటుపై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్ కు వివరించారు. ప్రధానంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో లక్ష 20 వేలకు పైగా ఓటర్లు, రెండు లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్ పూర్ మండలం, అమీన్పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారని,పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డిపేట, బీరంగూడ, అమీన్ పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30 వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్లు ఏర్పాటు చేశారని.. వీటి పరిధిలో గల రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు అనగా తెల్లాపూర్, వెలిమల, కొల్లూరు, ముత్తంగి పేరుతో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450 గృహాలు ప్రస్తుతం భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని.. వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్లో కలపాలని కోరారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్. అభ్యంతరాలను, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## దొంగ ఓటు వేయించి సర్పంచ్‌గా గెలిపించారు

### ఎంపీడీవోకు ఫిర్యాదు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(నమస్తే ఉదయం) జిల్లా లోని గట్టు మండల పరిధిలోని గంగిమాన్ దొడ్డి గ్రామంలో ఈనెల 11వ తేదీన స్థానిక సర్పంచ్ ఎన్నిక లు మొదటి విడత నిర్వహించారు. అందులో భాగంగా దొంగ ఓటు వేయించుకొని సర్పంచ్ గా కావాలి పద్మ గెలిచారని. సర్పంచ్ గా ఓడిపోయిన అభ్యర్థి జయమ్మ గట్టు మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దొంగ ఓటు వేసిన ఓటరు మండల కేంద్రానికి చెందిన వ్యక్తి గట్టు మండల కేంద్రంలో ఏడవ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్నడ ని అదే రోజు గంజిమాన్ దొడ్డి గ్రామంలో మళ్లీ ఓటు హక్కు వినియోగించుకుని దొంగ ఓటు వేశారని అభ్యర్థి జయమ్మ ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.



## ఓటు వేయడానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 (నమస్తే ఉదయం) : జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ గ్రామంలోని హైదరాబాద్ - హన్మకొండ జాతీయ రహదారి పై ఓటు వేయడానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2వ దశ పోలింగ్ లో ఓటు వేయడానికి హైదరాబాదు నుండి బైక్ పై వస్తున్న వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం బైకును ఢీ కొట్టిన సంఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మృతులు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నందనం గ్రామస్తులుగా గుర్తించినట్లు తెలిసింది. పోస్టుమార్టం కోసం మృత దేహాలను జనగామ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. సంఘటనకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డివిజన్‌ల విభజనలో రాజకీయ కుట్ర: బీజేపీ

బుద్వేల్, డిసెంబరు 13 (నమస్తే ఉదయం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల విభజన ఒక రాజకీయ కుట్ర అని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. శనివారం బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన శంషాబాద్ లోని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయం డివిజన్ ల విభజన పై చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఐఎం పార్టీని మెప్పించేందుకు, వెనుకబడిన వర్గాలు, హిందూ సమాజాన్ని రాజకీయంగా నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో డివిజన్లను కావాలని వక్రీకరించి విభజించిందని ఆరోపించారు. డివిజన్ల విభజన జనాభా ఆధారంగా జరిగిందా? ఓటర్ల సంఖ్య ఆధారంగా జరిగిందా? లేక మత ప్రాతిపదికన ఎంఐఎం గెలిచేలా ప్లాన్ చేసి చేశారా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ సూటిగా ప్రశ్నిస్తోందన్నారు. ఎంఐఎం అధికారం పెంచే విధంగా సరిహద్దులు మార్చడం రాజ్యాంగ విరుద్ధం, ప్రజాస్వామ్యానికి ముప్పు అని మండిపడ్డారు. .కాంగ్రెస్-ఎంఐఎం మధ్య ఉన్న అప్రకటిత పొత్తు వల్లే ఈ డివిజన్ల విభజన జరిగిందని, ఇది ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చీకటి ఒప్పందాల ద్వారా అమలు చేసిన దారుణ నిర్ణయం అని విమర్శించారు. బీజేపీ ఈ అంశంపై నిశ్శబ్దంగా ఉండబోదని, అవసరమైతే ప్రజా ఉద్యమం, న్యాయపోరాటం,చేసి అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ. అంజన్ కుమార్ గౌడ్ , పార్టీ గోల్కొండ-గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వై శ్రీధర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి, మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కె నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సీ హెచ్ నంద కిషోర్, వనపర్తి ప్రబారి బొక్క బాల్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కో కన్వీనర్ బుర్ర మహాలింగం గౌడ్ , ఓ బీ సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడికె రాజు, ఓ బీ సీ మోర్చా కార్యవర్గ సభ్యులు డి సత్యనారాయణ ముదిరాజ్, నాయకులు ఎస్. విజయ్ కుమార్, హరికిషన్ జీ, బాబురావు యాదవ్, నిఖిల్, బాత్కు శ్రీనివాస్ యాదవ్, శంషాబాద్ భాస్కర్ రెడ్డి, వంశీ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు సులిగే వెంకటేష్, సందీప్ ముదిరాజ్, ఎస్. వినయ్ రెడ్డి, జీ. పాండు యాదవ్, రవి కాంత్ రెడ్డి, కే. మహేష్ యాదవ్, మల్లేష్ చారి తదితరులు పాల్గొన్నారు.


ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

# పాదయాత్రగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయానికి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి


బుద్వేల్, డిసెంబరు 13 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శనివారం బీజేపీ నాయకులతో కలసి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయానికి కాలినడకన బయలు దేరి వెళ్లారు. మైలారేవుపల్లి ప్రగతి కాలనీ నుంచి పాదయాత్ర ను ప్రారంభించారు. శనివారం సాయంత్రం మధ్యలో ఆగి విశ్రాంతి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం స్వామీ వారిని దర్శించుకుంటామన్నారు. పాదయాత్ర లో 60 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం యాదాద్రి లక్ష్మీ నరసిం హ స్వామీ దేవాలయానికి పాదయాత్రగా ఎళుతున్నామని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలి పారు.


పాదయాత్రగా బీజేపీ నాయకులతో కలసి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరిన

# నూర్ భాషా దూదేకుల సంఘం నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఉప్పల్ నియోజకవర్గ) డిసెంబర్ 13 ( నమస్తే ఉ దయం):- రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ లోని పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ముకుమ్మడిగా చేరారు. దీనితో ఉప్పల్ నియోజకవర్గంలో బిఆరెస్ పతనం అంచుకు చేరుతుందన్న భావనలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారుతుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఉప్పల్ నియోజకవర్గంలో ఉ ప్పల్ నూర్ భాషాదూదేకుల సంఘం నేతలు కాంగ్రెస్ లో చేరికతో పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అల్లాబాషా, జానయ్య, నాయప్ప, రసూల్, రామ్ రెడ్డి, నడిపి రోశయ్య, కాసిం వల్లి,నాగూర్ బాషా పీరంభి , శిరయ్య, సిద్ధయ్య, నడిపి సిద్ధయ్య, ఉస్సని, చిన్న మౌలయ్య, రోశయ్య, నాయబ్ రసూల్, పెద్ద సిద్దయ్య , చింతలయ్య, కాసిం, సిద్దయ్య, పెద్ద పీరయ్య, మల్లికార్జున్, చిన్న పీరయ్య, పకీరయ్య, భవాని, రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన నూర్ భాషా దూదేకుల సంఘం నేతలు..

# ఉప్పల్ డివిజన్‌ను ఆదర్శంగా అభివృద్ధి చేస్తా

### కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ) డిసెంబర్ 13 ( నమస్తే ఉదయం ):- ఉప్పల్ డివిజన్ ను అభివృద్ధి దిశలో పయనింప చేస్తానని స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్ భరత్ నగర్ లో 60 లక్షల తో సీసీ రోడ్డు ,పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లో అభివృద్ధి దిశలో పయనింప చేస్తానని చెప్పారు ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చుందుకై పనులను చేపట్టామని అన్నారు. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉ ప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ విలేజ్ భరత్ నగర్ లోని మాల్ మైసమ్మ ఆలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఉప్పల్ ఓల్డ్ విలేజ్ భారత్ నగర్ లో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింహ రెడ్డి, పోగుల సత్తి రెడ్డి, మహంకాళి రాజు, సల్లా ప్రభాకర్ రెడ్డి, ఈగ శ్రీధర్, రంగుల శేఖర్ ముదిరాజ్, కాయల సుధాకర్, కాయల యాదయ్య, తైసీన్, బచ్చు రామ్, తోట రామ్ చందర్, గణేష్, శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్ పాత విలేజ్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను సందర్శించిన రజిత పరమేశ్వర్ రెడ్డి...



# కుమ్మరుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా: కొల్లూరి అర్జున్

హైదరాబాద్, డిసెంబర్ 13(నమస్తే ఉదయం) ప్రభుత్వం కుమ్మరుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అందజేయాలని సంఘం హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు కొల్లూరి అర్జున్ అన్నారు. శనివారం అర్జున్ తమ స్వంత డబ్బులతో ఎలక్ట్రికల్ సారి సూగురి అరవింద్ కొల్లాపూర్, నాగర్ కర్నూల్ కి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమ్మరుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో ఆర్థికంగా స్తోమత లేనివారికి ఇదే విదంగా వారికీ అవసరమైన పనిముట్లు కొల్లూరి అర్జున్ అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శామ్ కుమార్ , ఉద్యోగుల విభాగం అధ్యక్షులు, రమేష్ ,ఆర్,కే, పాట్, మాధుగుల అరుణ్ , శాలివాహన రమేష్ , రూపేష్ కుమార్ . ప్రమోద్ నాగుల . కొల్లూరి అర్జున్ పాల్గొన్నారు.


సంప్రదాయ రుచులకు సంప్రీతి తెలుగు కిచెన్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# ఆంధ్ర-తెలంగాణ-రాయలసీమ రుచుల సమ్మేళనం సంప్రీతి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కాప్రా సర్కిల్ ) డిసెంబర్ 13 ( నమస్తే ఉదయం ):-కాప్రా సర్కిల్ డా. ఏఎస్ రావునగర్‌లోని రాధిక బస్‌స్టాప్ సమీపంలో, అణుపురం ఎస్ఎస్ హైట్స్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన సంప్రీతి తెలుగు కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు లు పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఈ రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. తెలుగు సంప్రదాయ వంటకాల ఘనతను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యం ఉ న్నతమైనదన్నారు . వ్యాపారవేత్త మోనికా సింగం 'సంప్రీతి తెలుగు కిచెన్'ను ప్రారంభించిన్నందుకు ఆమెను అభినందించారు."తెలుగు సంప్రదాయ రుచుల సంబరం" అనే నినాదంతో ప్రారంభమైన ఈ రెస్టారెంట్‌లో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక వంటకాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. రాయలసీమ కారం, ఆంధ్ర వంటకాల పులుపు, తెలంగాణ గ్రామీణ రుచుల సమ్మేళనంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ వంట విధానాలు, స్థానిక పదార్థాలు, ప్రత్యేక మసాలాల వినియోగంతో వంటకాలు తయారు చేస్తున్నామని మోనికా సింగం వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కార్మికులు చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

## మహిళా కార్మికులకు న్యాయబద్ధంగా

# వేతనాలు పెంచాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్,నాచారం ) డిసెంబర్ 13 ( నమస్తే ఉదయం ):-మహిళా కార్మికులకు న్యాయబద్ధంగా వేతనాలు పెంచాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాచారం పారిశ్రామిక వాడలో షాహి ఎక్స్పోర్ట్ కంపెనీ వద్ద కార్మికులు చేపట్టిన ధర్నాలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయబద్ధంగా కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. కార్మికులకు వేతనాలు పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చెప్పారు. నాచారం పారిశ్రామి కవాడలో కార్మికుల వేధిం పులు అరికట్టాలని కోరుతూ జరిగిన ధర్నా లో పాల్గొని కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశామన్నారు. కార్మికుల పాలిట గుదిబండగా మారిన జీవో నంబరు 44ను వెంటనే సవరించి వేతనాలు పెంచాలన్నారు. కార్మికులకు వేత నాలు పెంచే విషయం తమ పరిధిలో లేదని, సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి నట్లు కంపెనీ జీఎం మురళి తెలిపినట్టు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733